క్లుప్తంగా

దుర్గామాతకు పూజలు



నర్సంపేట : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో దుర్గా మాతను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాతకు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో దుర్గా మాత సరస్వతి రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు. చిన్నారులకు వేమిశెట్టి శ్రీనివాస్ పుస్తకాలను అందజేశారు. మధ్యాహ్నం అమ్మ వారికి రూ.2 లక్షలతో లక్ష్మీదేవిని అలంకరించారు. కార్యక్రమంలో అంచూరి కృష్ణమూర్తి, పిన్న రామనాథం, నాగమల్ల కృష్ణమూర్తి, వంగేటి గోవర్ధన్, దొడ్డ రవీందర్, పాలకుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతిదేవిగా..

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం దుర్గామాత సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నారులతో తల్లిదండ్రులు పూజ చేయించారు.

రాష్ట్ర కార్యదర్శిగా మల్లయ్య



చెన్నారావుపేట : తెలంగాణ కుమ్మరుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన వనపర్తి మల్లయ్య ను నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మల్లయ్య మీడియాతో మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షుడు మోహన్‌కు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల కన్వీనర్‌గా రమేశ్



చెన్నారావుపేట : బీఆర్ఎస్ యూత్ విభాగం మండల కన్వీనర్‌గా ఈర్యతండాకు చెందిన మూడు రమేశ్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు మండల ఇన్‌చార్జ్ కంది కృష్ణ చైతన్యరెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు గుర్తింపు ఉంటుందని చెప్పారు.

ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడిగా రవి



నర్సంపేట : ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) పట్టణ అధ్యక్షుడిగా కంచు రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా రవికి ఏఐసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి నియామక పత్రాన్ని శుక్రవారం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, కర్నాటి పార్వతమ్మ, చింతల సాంబరెడ్డి, ముత్తినేని వెంకన్న, కంచర్ల వెంకన్న, దండెం రతన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్‌లో మృతదేహం

రాయపర్తి : మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లోకి శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొచ్చింది. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించారు. మృతదేహం గుర్తుపట్టని విధంగా ఉందని వారు తెలిపారు.

కూరగాయల ట్రాలీ బోల్తా

రాయపర్తి : కూరగాయల లోడ్‌తో వెళ్తున్న టాటా మ్యాజిక్ ట్రాలీ బోల్తా పడిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. వరంగల్ నుంచి కూరగాయలను లోడ్ చేసుకొని తొర్రూరుకు వస్తున్న క్రమంలో అదుపుతప్పి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో బోల్తాపడింది. ఎవరికి గాయాలు కాకపోవడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన

● ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి



ఖానాపురం : సభలో మాట్లాడుతున్న దొంతి మాధవరెడ్డి

ఖానాపురం : కాంగ్రెస్‌తోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని ఏఐసీసీ సభ్యుడు, ఆ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. హాత్ సే హాత్ జోడో యాత్ర సందర్భంగా మండల కేంద్ర శివారులోని పెట్రోల్ బంక్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాధవరెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తి స్థాయిలో చేయకుండా ప్రజలను మోసం చేసిందని, తెలంగాణను అప్పుల్లోకి నెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని హామీలనూ అమలు చేస్తామని తెలిపారు. సభలో నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు హరిబాబు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఇంద్రదేవ్, మండల అధ్యక్షుడు రాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముస్తఫా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విధానాలు నచ్చకే కాంగ్రెస్‌లో చేరిక

నర్సంపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు నచ్చకనే పలువురు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఏఐసీసీ సభ్యుడు, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని దాసరిపల్లి నుంచి 17, చిన్నగురిజాల నుంచి 15 కుటుంబాలు, నల్లబెల్లి మండలం గుండ్లపాడు నుంచి బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తోట సంపత్, నాయకులు అనుముల మల్లారెడ్డి, పొన్నాల సురేశ్, తదితరులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

దుగ్గొండి : మండలంలోని బంధంపల్లి, తొగర్రాయి గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బంధంపల్లి గ్రామానికి చెందిన ఒడ్డెపల్లి కృష్ణ, అంకిల్ల పోషయ్య, జన్ను ప్రభాకర్, తొగర్రాయికి చెందిన చిలువేరు బాబు, ఆనందం, కుమారస్వామి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారి మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని ఎల్లాయగూడెంకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని బంధనపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఝాన్సీరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, నాయకులు మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కొడగాని ఉమ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మత్తడి రాళ్ల తొలగింపుతో ఆందోళన



రైతులు, మత్స్యకారులతో మాట్లాడుతున్న ఏఈ

వర్ధన్నపేట : వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు మత్తడి రాళ్లు తొలగించడాన్ని నిరసిస్తూ రైతులు, మత్స్యకారులు మత్తడి వద్ద శుక్రవారం ఆందోళన చేశారు. వర్షాకాలంలో అధిక వర్షాలతో చెరువు కట్ట తెగిపోతుందని మత్తడి రాళ్లు తొలగించి ఆ స్థానంలో తిరిగి రాళ్లతో మత్తడిని కట్టి మత్తడి గోడ ఒక వరుస రాళ్లు తొలగించడంపై రైతులు అనుమానాలు వ్యక్తం చేశారు. చెరువు కట్ట ఎత్తు తక్కువగా ఉందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే అరూరి రమేశ్ స్పందించి మత్తడి రాళ్లను తిరిగి పెంచి చెరువు ఆయకట్టు తగ్గకుండా చూడాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ, వార్డు కౌన్సిలర్లు పూజారి సుజాత రఘు, కోదాటి దేవేందర్‌రావు, తుమ్మల రవీందర్, కొండేటి అనిత సత్యం మత్తడి వద్దకు చేరుకుని సమీక్షించారు. నీటిపారుదల శాఖ ఇంజనీర్ అమర్‌నాథ్‌ను వివరణ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో అధిక వర్షాలతో చెరువులో నీరు పెరగడంతో చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఏర్పడడంతో మత్తడి రాళ్లను తొలగించినట్టు తెలిపారు. ఆ స్థానంలో తిరిగి మత్తడి రాళ్లను నిర్మించగా పైవరసలో మత్తడి రాళ్ల స్థానంలో కాంక్రీట్ వేయాలనే ఆలోచనతో రాళ్లను తొలగించినట్టు చెప్పారు. మత్తడి ఎత్తును పెంచడానికి, తగ్గించడానికి అనుమతులు లేవన్నారు. కట్ట ఎత్తు తక్కువగా ఉందన్న విషయమై చెరువు కట్ట నిర్మించడంలో కొంత మేర మాత్రమే పనులు మంజూరయ్యాయని చెప్పారు. రివిటింగ్ సైతం వచ్చే సీజన్ నాటికి పూర్తి చేస్తామన్నారు. పనులు నాణ్యతతో పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని వివరించారు.

గెలుపే లక్ష్యంగా పని చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్

నల్లబెల్లి : శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ చెట్టుపల్లి మురళీధర్ అన్నారు. మండలంలోని గుండ్లపహాడ్, బజ్జుతండా, ముచ్చింపుల గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మురళీధర్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, కొత్తపల్లి కోటిలింగాచారి, పాలెపు రాజేశ్వర్‌రావు, బానోత్ హరినాథ్‌సింగ్, గందె శ్రీనివాస్‌గుప్తా, కలువాల భగీరథ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నర్సంపేట



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటనర్సయ్య

ఖానాపురం : అభివృద్ధిలో నర్సంపేటను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అగ్రబాగాన నిలిపారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య తెలిపారు. మండలంలోని ధర్మరావుపేటలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కోట్లాది రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. సుదర్శన్‌రెడ్డిని మరోసారి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని మంగళవారిపేటలో పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం యూత్ కన్వీనర్ రాణా ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

‘ఆరు గ్యారంటీ’ల అమలు ఖాయం



నర్సంపేట : ప్రచారం చేస్తున్న నాయకులు

నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల అమలు ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ కమిటీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ చింతల సాంబరెడ్డి, మాజీ వార్డు సభ్యుడు నాడెం స్వరూప రాజేశ్వర్ తెలిపారు. పట్టణంలోని 8వ వార్డులో శుక్రవారం నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడారు. ఇంటింటికీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యదర్శి మోటం రవికుమార్, వార్డు కమిటీ అధ్యక్షులు గిరగాని రమేశ్, పిన్నింటి కిరణ్ పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని వెంకటాపురం, గొల్లపల్లి, పత్తిపాక గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్ మాట్లాడారు. పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు లావుడ్యా తిరుమల్ చౌహాన్, నాయకులు వంగాల బాబు, అనిల్‌కుమార్, సంతోశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

యువజన సంక్షేమానికి పెద్దపీట

దుగ్గొండి : బీఆర్ఎస్ ప్రభుత్వం యువజన సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఆ పార్టీ నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ తెలిపారు. మండలంలోని తిమ్మంపేట, గిర్నిబాయి, రేకంపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన యూత్ మీట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలలో అభివృద్ధికే పట్టం కట్టాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిరంతరం కృషి చేశాడని తెలిపారు. అభివృద్ధితోపాటు యువత భవిత కోసం మెడికల్ కాలేజీ, కేజీ టూ పీజీ గురుకుల విద్యాలయాలు, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు మోడెం విద్యాసాగర్, కూస సమత రాజు, ఇమ్మడి యుగంధర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

చెన్నారావుపేట : బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి జరిగిందని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ రాయిడి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో సర్పంచ్ కుండె మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపునకు బాటలు వేయాలని కోరారు. సమావేశంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు



క్రీడలను ప్రారంభిస్తున్న రంజిత్‌రెడ్డి

చెన్నారావుపేట : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ తెలిపారు. మండలంలోని బాపునగర్ గ్రామ సేవలాల్ యూత్ ఆధ్వర్యంలో లింగగిరిలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, సర్పంచ్‌లు సిద్దన రమేశ్, తప్పెట రమేశ్, భద్రునాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీశ్, రావుల మహిపాల్‌రెడ్డి, సాగర్, చిన్న రాజు, నరేశ్, సోములు, కోటయ్య, అశోక్, మల్లం వేణు, సుధాకర్, యూత్ బాధ్యులు రాజేందర్, రాజు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నర్సంపేట : ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్ కోరారు. పోస్టాఫీస్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలు రావని చెప్పారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ రాజన్, ఎంటీఎస్ సురేశ్, సిబ్బంది అశోక్, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, రత్నాకర్, రాజశేఖర్, నరేశ్, సతీశ్, అఫ్రోజ్, యశ్వంత్, పవన్, సంపత్‌కుమార్, కల్పన, అనూష, రవళి, కృష్ణ, రవి, నాగేందర్, ప్రనీశ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



పెర్కవేడులో సాయం అందజేస్తున్న నాయకులు

రాయపర్తి : మండలంలోని పెర్కవేడులో ఇటీవల గారె కొమురుమల్లు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను అంబేడ్కర్ సంఘం నాయకులు శుక్రవారం పరామర్శించి రూ.5 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గారె ఉపేందర్, గారె కిరణ్, నల్ల రవీందర్, వంగాల కృష్ణమూర్తి, బందు రాజు, వేల్పుల వెంకన్న, గారె రమేష్, గారె కృష్ణ, ఐత కర్ణాకర్, బిర్రు అంజనేయులు, వేల్పుల అనిల్, నల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తిర్మలాయపల్లిలో..

మండలంలోని తిర్మలాయపల్లిలో కొంద్ర ఐలయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి వివేకానంద చారిటీ ట్రస్ట్ నిర్వాహకులు 50 కేజీల బియ్యం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మడిపెద్ది నాగార్జున, బండి రాజు, మడిపెద్ది నరేశ్, బండి రఘు, గోగుల అనిల్, గజవెల్లి నాగరాజు, మెరుగు గణేశ్, మెరుగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఆపాలని నిరసన

నర్సంపేట : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడిని ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి మాట్లాడారు. ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై మారణహోమం సృష్టిస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, నాయకులు కత్తుల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు

శాయంపేట : మండలంలోని గట్లకనిపర్తిడట నాగార్జున స్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ వేడుక నిర్వహించారు. బతుకమ్మలతో విద్యార్థులు ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పర్వదినం నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గుర్రం అశోక్, ప్రిన్సిపాల్ వినీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ(యూ) అభ్యర్థిని ఆదరించాలి



మాట్లాడుతున్న మాస్ సావిత్రి

వర్ధన్నపేట : వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో ఎంసీపీఐ(యూ) అభ్యర్థిగా పోటీ చేస్తున్న అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర మహిళ కన్వీనర్, ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాస్ సావిత్రిని ఆదరించి గెలిపించాలని కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి కోరారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధికి ఆమెడ దూరంలో ఉందన్నారు. కాకతీయ కళావైభవం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి జరగడం లేదన్నారు. పరిశ్రమల ఏర్పాటులో నిర్లక్ష్యం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నిరుద్యోగం పెరిగి పోయిందని చెప్పారు. అనంతరం సావిత్రి మాట్లాడారు. ప్రజలు ఆదరించాలని కోరారు. సమావేశంలో నాయకులు పెద్దారపు రమేష్, ఎస్ రెడ్డి హంసరెడ్డి, వంగల రాగసుధ, నర్ర ప్రతాప్, కనకం సంధ్య, గడ్డం నాగర్జున, కుమారస్వామి, అరుణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

‘కేంద్ర’ నిధులతోనే సంక్షేమ పథకాలు

నల్లబెల్లి : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలౌతున్నాయని, రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుపని చేయాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు కోరారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బోయే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు రేసు శ్రీనివాస్, కంభంపాటి ప్రతాప్, దేవేందర్ గౌడ్, తడుక అశోక్, రేవూరి నర్సింహారెడ్డి, బొట్ల పవన్, వల్లే రమేశ్, వేముల రాజు, బచ్చు వెంకటేశ్వర్లు, కక్కెర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శి చొరవ అభినందనీయం



ఇన్సూరెన్స్ బాండ్ పేపర్లను అందజేస్తున్న ప్రకాశ్

నల్లబెల్లి : మండలంలోని నందిగామ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు చొరవ తీసుకుని కూతురు జన్మదినాన్ని పురస్కరించుకొని సొంత డబ్బుతో మల్టీపర్పస్ వర్కర్లకు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయించడం అభినందనీయమని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజు శుక్రవారం కార్మికులకు ఇన్సూరెన్స్ బాండ్ పేపర్లు అందించగా ప్రకాశ్ మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు రాజును స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మల్టీపర్పస్ సిబ్బంది రవి, రాజ్‌కుమార్, రాజు, కిషన్, హరీశ్, సునీత, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో అరెస్టు

చెన్నారావుపేట : దొంగతనానికి పాల్పడిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్టు సీఐ హతిరామ్ తెలిపారు. నెక్కొండకు చెందిన దుర్గాల ధర్మరాజు మండలంలోని లింగగిరిలో వరుస దొంగతనాలకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన మల్లం వేణు ఇంట్లో బంగారం, నగదు చోరీ చేశాడు. గుగులోతు సునిత మెడలోని బంగారు గోపితాడు అపహరించాడు. ఈ కేసులో ధర్మరాజుకు 8 నెలల జైలు శిక్ష విధించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై తోట మహేందర్, కానిస్టేబుల్ స్వామి పాల్గొన్నారు.

రథయాత్ర కరపత్రాల విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

రాయపర్తి : ఈనెల 24న వర్ధన్నపేటలో తలపెట్టిన మంద కృష్ణ మాదిగ రథయాత్ర కరపత్రాలను వళపాక కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం విడుదల చేవారు. ఈ సందర్భంగా ఆ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాసాని గోపాల్ మాట్లాడారు. రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఇన్‌చార్జ్ ధర్మయ్య, నాయకులు సుధాకర్, జంపయ్య, లాలయ్య, సాయిలు, కుమార్, ప్రవీణ్, సారయ్య, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడి



మద్యం బాటిళ్లతో పోలీసులు

పర్వతగిరి : మండలంలోని మూడెత్తులతండాలో టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన భూక్య రవి నిర్వహిస్తున్న బెల్ట్ షాపులో రూ.16,930 విలువ చేసే మద్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై లవన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, పర్వతగిరి పీసీ రాజు, హోంగార్డు ఆశీర్వాద్ పాల్గొన్నారు.

‘రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే’

ఆత్మకూరు :రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కాళీప్రసాద్ అన్నారు. మండలంలోని చౌళ్లపెల్లి, ఆగ్రంపహాడ్ గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాళీప్రసాద్ మాట్లాడారు. పరకాలలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి బయ్య పైడి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



వృద్ధుడిని పరామర్శిస్తున్న నాయకులు

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, ఊకల్, గట్టికల్ తదితర గ్రామాలకు చెందిన పలువురు మృతుల కుటుంబాలను, ప్రమాదాల్లో గాయపడిన వారిని బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.